క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

బీబీనగర్ : మండల కేంద్రంలోని నేడు (ఆదివారం) ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ మండల ఏఈ మనోహర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ మరమ్మతులు ఫీడర్ లైన్‌ల వెంట ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం, లైన్ మరమ్మతులు కోసం సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

చెట్లను తొలగించేందుకు బహిరంగ వేలం

రామన్నపేట : మండల కేంద్రంలో చిట్యాల–భువనగిరి రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్నటువంటి 25చెట్లను తొలగించి కలప తీసుకొనుటకు గాను ఈనెల 4న బహిరంగ వేలంను నిర్వహించ నున్నట్లు ఆర్ అండ్ బీ డీఈఈ షహనాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనదలచినవారు గుర్తింపు కార్డు కలిగి ఉండాలని, ఏపీఏఓ భువనగిరి పేరున రూ .7000డీడీ రూపంలో చెల్లించాలని పేర్కొన్నారు. వేలంపాట కనీసధర రూ 61,368 లుగా నిర్ణయించగా, వేలం దక్కించుకున్న వారు 8వ తేదీలోగా మొత్తం డబ్బులను చెల్లించి వారంరోజుల్లోగా అడ్డుగా ఉన్నటువంటి చెట్లను తొలగించాల్సి ఉంటుందని తెలిపారు.

బీజేపీ సీనియర్ నేత భుజంగరెడ్డికి నివాళి

బీబీనగర్ : మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ యాస భుజంగరెడ్డి(65) గుండెపోటుతో శనివారం ఉదయం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బిజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్ సుందర్‌రావు మృతదేహంపై పూల మాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు పంజాల రామాంజనేయులు, పాట్లోళ్ల శ్యామ్‌గౌడ్, గాదె నరేందర్‌రెడ్డి, మెట్ట శ్రీనివాస్‌రెడ్డి, పిట్టల అశోక్, జంగారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, రవిందర్, నివాళులర్పించారు.

ప్రజల్లో అవగాహన పెరగాలి

భువనగిరి : గుండెపోటు వచ్చినప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తల పై శనివారం ట్రాఫిక్ పోలీస్‌ల ఆధ్వర్యంలో పట్టణంలోని పెట్రోల్ బంక్‌లు, మెకానిక్ సెంటర్లు, టీ స్టాల్స్ వద్ద సీపీఆర్ పై డాక్టర్ అజయ్‌కుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐలు మధుసూదన్, జీతేందర్‌రెడ్డి, ఎస్‌ఐలు కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

టోల్‌ప్లాజా వద్ద రక్తదాన శిబిరం

బీబీనగర్ : మండలంలోని గూడూరు టోల్‌ప్లాజా వద్ద శనివారం ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టోల్‌ప్లాజా అధికారులు, సిబ్బంది, వాహనదారులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టోల్‌ప్లాజా జీఎం తేజోనిధి, మేనేజర్ సుధీర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

ఆత్మకూరు(ఎం) : పత్తి చేనుకు గుంటుక తోలుతుండగా విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని రహీంఖాన్‌పేటలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కౌలు రైతు గంగదారి వెంకన్న ఊట్కూరి దామోదర్‌రెడ్డి వ్యవసాయ భూమి పత్తి చేనులో ఆవులతో గుంటుక తోలుతున్నాడు. ఈ క్రమంలో విద్యుత్ స్తంభం స్టే వైరు అసంపూర్తిగా ఉండటంతో విద్యుత్ సరఫరా అయింది. దీంతో ఆవు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. రైతు గంగదారి వెంకన్నకు తృటిలో ప్రమాదం తప్పింది. మృతి చెందిన ఆవు విలువ సుమారు రూ. 50వేల వరకు ఉంటుందని రైతు తెలిపారు.

మంత్రి హరీశ్‌రావును కలిసిన సర్పంచ్

తుర్కపల్లి : ముఖ్యమంత్రి దత్తత గ్రామం వాసాలమర్రి సర్పంచ్ పోగుల ఆంజనేయులు శనివారం ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావును వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి గురించి తెలియజేసినట్లు, గ్రామానికి కావాల్సిన పనుల పైన మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు రవి, పాల్గొన్నారు.

రైతులకు సత్వర న్యాయం జరగాలి

భువనగిరి : వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రాల ద్వారా రైతులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి మురళీమోహన్ పారా లీగల్ వలంటీర్లకు సూచించారు. శనివారం జిల్లా కోర్టులో నిర్వహించిన వ్యవసాయ న్యాయ సహాయ, సలహా శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు పండించి విక్రయించిన పంట ఉత్పత్తులకు నగదు చెల్లింపులో జాప్యం జరుగుతుండడంతో నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి, రామన్నపేట, రాజాపేట మండలాల రైతులు, పారా లీగల్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రూప్ -4 పరీక్ష

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా గ్రూప్–4 పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 15 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. లక్కారంలో -02, తూప్రాన్‌పేట-01, తంగడపల్లి-01తో పాటు చౌటుప్పల్‌లో -11 విద్యా సంస్థల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో 3720మందికిగాను 2780 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో సుమారు 20మంది వరకు సమయానికి పరీక్షా కేంద్రాలకు హాజరుకాలేక వెనుదిరిగారు. హాల్‌టికెట్ గుర్తింపు విషయంలో పెళ్లైన కొందరు అమ్మాయిలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వివాహానికి ముందు ఉన్న ఇంటి పేరు, వివాహం తర్వాత మారిన ఇంటి పేరుకు సరి ఉండని కారణంగా హాల్‌టికెట్ గుర్తింపులో అధికారులు అభ్యంతరం తెలిపారు. ఈ క్రమంలో వివాహానికి ముందు వివిధ స్టడీ సర్టిఫికెట్‌లలో ఉన్న గుర్తింపు తీసుకు రావాల్సి వచ్చింది. ఇందుకోసం పలువురు అభ్యర్థులు ఒత్తిడికి గురయ్యారు. పరీక్ష కేంద్రాల అడ్రాస్ విషయంలో గూగుల్ మ్యాప్ చూసుకుని వెళ్లిన వారికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. కృష్ణవేణి స్కూల్ సొంత భవనానికి బదులుగా గతంలో ఉన్న అద్దె భవనాన్ని చూపింది. అలాగే మాతృశ్రీ డిగ్రీ కళాశాల పేరిట మ్యాప్ పెట్టుకుని మాతృశ్రీ జూనియర్ కళాశాలను చూసి వెళ్లారు. ఈ క్రమంలో పలువురు అభ్యర్థులు సరైన సమయంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోకపోవడంతో పరీక్ష హాల్‌లోకి అనుమతించలేదు. పరీక్షా కేంద్రాలను ఏసీపీ మొగిలయ్య, సీఐ దేవేందర్‌ను సందర్శించారు.

యాదగిరిగుట్ట : టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన గ్రూప్ 4 పరీక్షలు యాదగిరిగుట్ట పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా జరిగాయి. భూదాన్‌పోచంపల్లికి చెందిన ఓ అభ్యర్థి ఆలస్యంగా రావడంతో అధికారులు అతడిని అనుమతించలేదు. ఆలేరు మండలం గొలనుకొండకు చెందిన రఘు అనే అభ్యర్థి మధ్యాహ్నం భోజనం విరామ సమయంలో బయటకు వచ్చిన సమయంలో రఘుకు ఫిట్స్ రావడంతో కింద పడిపోయాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న తాగి పడేసిన బీరు సీసాపై పడటంతో తలకు తీవ్ర గాయమైంది. దీంతో స్థానికంగా ఉన్న అభ్యర్థులు గమనించి, 108 వాహనం ద్వారా ఆలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని శనివారం నిర్వహించిన గ్రూప్ -4 పరీక్ష ప్రశాంతంగా జరిగాయి.


భువనగిరి జాగృతి కళాశాలలో అభ్యర్థులను చెక్ చేసి లోపలికి పంపుతున్న పోలీసులు

విజ్ఞాన్ కళాశాలలో 720 మందికిగాను 151 మంది, సెయింట్‌మేరీస్ ఇంజనీరింగ్ కళాశాలలో 672 మందికి గాను 164 మంది, మోడల్‌స్కూల్‌లో 288 మందికిగాను 75 మంది గైర్హాజరైనట్లు తహసీల్దార్ వీరాభాయి తెలిపారు. కాగా ఆయా పరీక్షా కేంద్రాలను చౌటుప్పల్ ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి సందర్శించి, పరీక్షలు జరుగుతున్న తీరు, వసతులను పరిశీలించారు.

రామన్నపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షాకేంద్రంలో 240మంది అభ్యర్థులకు గాను 196మంది, శ్రీహిందూ కళాశాల పరీక్షాకేంద్రంలో 336మంది అభ్యర్థులకు గాను 264మంది హాజరయ్యారు. తహసీల్దార్ ఆశోక్‌రెడ్డి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. చీఫ్ సూపరింటెండెంట్లుగా శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రావు వ్యవహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్‌ఐ ఎం.లక్ష్మయ్య బందోబస్తును ఏర్పాటు చేశారు.

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలోని గ్రూప్4 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 6 పరీక్ష కేంద్రాల్లో 1536 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. 398మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో నిర్వహించిన గ్రూప్–4 పరీక్షలు 288 మంది అభ్యర్థులకు గాను 217 మంది అభ్యర్థులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ అంబటి శోభరాణి తెలిపారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ మల్యాల గ్రామ రెవెన్యూ పరిధిలో ఉండడంతో చిరునామా సరిగా తెలియక కొందరు అభ్యర్థులు మల్యా ల గ్రామంలోకి వెళ్లి పరీక్షల కేంద్రం వెతికారు. ఈ ప రీక్ష కేంద్రాన్ని భువనగిరి డీసీపీ రాజేశ్ చంద్ర, ట్రైనీ ఐపీఎస్ అధికారి శివం తహసీల్దార్ పద్మ సుందరి, ఎంపీడీఓ సరిత, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు.


చౌటుప్పల్ : హాల్ టికెట్, ఐడీలో పేరు తేడా ఉండటాన్ని గుర్తించి అభ్యర్థిని బయట నిలిపిన అధికారులు

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సేక్రెడ్ హార్ట్ హైస్కూల్‌లో నిర్వహించిన గ్రూపు–4 పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగింది. ఆలస్యంగా వచ్చిన ఓ అభ్యర్థిని అధికారులు వెనక్కి పంపించారు. పరీక్షా కేంద్రానికి 480 మంది అభ్యర్థులు అలాట్ చేయగా 380 మంది హాజరు కాగా వంద మంది అభ్యర్థులు గైర్హాజర్ అయ్యారు. ఒక్కో అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. ఆత్మకూరు(ఎం) మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన అభ్యర్థి ముత్తినేని కుమార్ 9.58 నిమిషాలకు పరీక్షా కేంద్రానికి చేరుకోగా అధికారులు అనుమతించక పోవడంతో వెనుదిరిగి వెళ్లిపోయాడు. హాల్ టికెట్‌లో మోత్కూరు మండలం పొడిచేడు గ్రామానికి చెందిన జిట్ట సంధ్యారాణి పేరు హాల్ టిక్కెట్‌లో అభ్యర్థి పేరు వద్ద ఎస్ఎస్సీ అని నమోదు కావడంతో ఆధార్ కార్డు ఆధారంగా అధికారులు పరిశీలించి పరీక్షకు అనుమతించారు.

వలిగొండ : మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన గ్రూప్ 4 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో పవిత్రాత్మ, శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు పరీక్షా కేంద్రాలలో 384 మంది అభ్యర్థులకు 72 మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలు రూట్ అధికారి గణేశ్ నాయక్ పర్యవేక్షనలో లైజన్ అధికారులు ప్రదీప్ , మల్లయ్య ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. పరీక్షా కేంద్రాలను రామన్నపేట సీఐ మోతీరాం సందర్శించారు.

బీబీనగర్ : మండలంలోని గూడూరు గ్రామ పరిధిలో గల బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన గ్రూప్ 4పరీక్షకు 39మంది గైర్హాజరైనట్లు తహసీల్దార్ ఆంజనేయులు తెలిపారు. మొత్తం 188మంది అభ్యర్థులకు గాను 149మంది హాజరైనట్లు తెలిపారు.


యాదగిరిగుట్ట : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభ్యర్థి హాల్ టిక్కెట్ పరిశీలిస్తున్న అధికారులు



ఆలేరు రూరల్ : ఆలేరు హైస్కూల్ వద్ద..


మోత్కూరు : క్యూలో నిలబడ్డ అభ్యర్థులు

కేంద్ర పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి

చౌటుప్పల్ : ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను తీసుకువెళ్లాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ బీజేపీ విస్తారక్ చైతన్య తెలిపారు. ప్రజలకు ఆయా పథకాలు వివరించి ప్రభుత్వ విజయాలను ప్రచారం చేయాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని ఒక ఫంక్షన్‌హాల్లో శనివారం శక్తి కేంద్రం ఇన్‌చార్జ్‌లు, బూత్ అధ్యక్షులు , ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం చేపట్టాలని పార్టీ శ్రేణులకు నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, కామిశెట్టి శైలజభాస్కర్, బూత్ అధ్యక్షులు పాశం కృష్ణ, కాసోజు గోవర్ధన్‌చారి, నాయకులు లింగాచారి, రాంరెడ్డి, అయిలయ్య, శివచరణ్, పాలెం శ్రీనివాస్, కానుగు శేఖర్, భిక్షం, ముత్యం, రాము, రాజు పాల్గొన్నారు.

మోదీ పాలనలో బలపడిన ఆర్థిక వ్యవస్థ

రామన్నపేట : ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొమ్మిదేళ్ల పాలనలో దేశం ఆర్థికంగా బలపడిందని పార్టీ కేంద్ర పరిశీలకురాలు మైత్రీగౌడ్ తెలిపారు. శనివారం మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా సిరిపురం, ఇంద్రపాలనగరం గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి మొగులయ్య, మండలాధ్యక్షుడు తాటిపాముల శివక్రిష్ణ, జిల్లాకార్యదర్శి గర్దాసు సురేష్, ప్రధానకార్యదర్శులు శానగొండ మల్లికార్జున్, యాదాసు లక్ష్మణ్, అంజయ్య, వెంకటేష్, రమేష్, పల్లవు దుర్గయ్య, గండికోట హరిక్రిష్ణ, గర్దాసు శ్రీకాంత్ పాల్గొన్నారు.


రామన్నపేట : ఇంద్రపాలనగరంలో పథకాలపై ప్రచారం చేస్తున్న పార్టీ పరిశీలకురాలు

బీజేపీని ఆదరించండి

మోటకొండూర్ : వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఆదరించి అధికారంలోకి తీసుకురావాలని ఆ పార్టీ నాయకులు పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో 'ఇంటింటికి బీజేపీ' కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే నిరుపేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీసరి తిరుమలరెడ్డి, అనంతుల పాండురంగారెడ్డి, బాలరాజుగౌడ్, రమేష్, రేగు మల్లేష్, కొత్తపేట స్వామి, నర్సయ్య పాల్గొన్నారు.

వైద్య సేవలు చరిత్రలో నిలిచిపోతాయి

యాదగిరిగుట్ట: నిమ్స్ ఆస్పత్రి కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ అమరేశ్వర్‌రావు, క్యాన్సర్ శస్త్రచికిత్స నిపుణురాలు డాక్టర్ గీత నాగశ్రీ సేవలు చరిత్రలో నిలిచిపోతాయని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి కొనియాడారు. శనివారం ప్రపంచ డాక్టర్ డే సందర్భంగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో వారిని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారికి డాక్టర్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, కేన్సర్ శస్త్ర చికిత్స నిపుణురాలు గీత నాగశ్రీ ఆలేరులో ఉచితంగా మెడికల్ క్యాంప్‌ను నిర్వహించి 200 మంది మహిళలకు సేవలను అందించారని గుర్తు చేశారు. అలాంటి వైద్యులు ఉన్నారు కాబట్టే ఎంతో మంది ప్రజలు ధైర్యంగా జీవిస్తున్నారని చెప్పారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించాలని కోరారు.


డాక్టర్ అమరేశ్వర్‌రావును సన్మానిస్తున్న విప్ సునిత

కల్లు గీత పారిశ్రామిక సంఘం ఎన్నికలు

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గీత పారిశ్రామిక సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నికల అధికారి రంజిత్‌రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మెరుగు యాదగిరి, ఉపాధ్యక్షులుగా శనగోని వెంకన్న, కార్యదర్శిగా కమ్మంపాటి సోమనర్సయ్య, డైరెక్టర్లుగా ఎరుకలి పాపయ్య, తాళ్ల స్వామి, కన్న అంజయ్య, దోరేపల్లి యాదగిరి, శనగోని రాములు, లింగాల నర్సయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు తండ సత్తయ్య, మెరుగు రాజు, గనగాని నర్సింహ, తండ వీరస్వామి, భూపతి నర్సింహ్మ, మాద కాశీం పాల్గొన్నారు.

పోతిరెడ్డిపల్లిలో..

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పోతిరెడ్డిపల్లిలో కల్లు గీత సహకార సంఘానికి ఎన్నికల అధికారి బండి శ్రీనువాస్ శనివారం ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షుడిగా మక్తాల నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షుడిగా కోల రమేష్, కార్యదర్శిగా కోల ముత్యంగౌడ్, డైరెక్టర్లుగా గనగాని ముత్యంగౌడ్, యమగాని నర్సయ్య , యమగాని రాజయ్య, మక్తాల అయిలయ్య, మక్తాల నరేష్, కోల లక్ష్మయ్య ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గనగాని మాధవిమల్లేశం గౌడ్, మాజీ అధ్యక్షులు మక్తాల స్వామి పాల్గొన్నారు.

వంగపల్లి పాలసంఘం చైర్మన్‌గా శ్రీశైలం

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని వంగపల్లి గ్రామ పాల సంఘం చైర్మన్‌గా క్లోపల్లి శ్రీశైలం 16సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్‌లుగా అచ్చిన క్రిష్ణస్వామి, చంద్రగిరి, ప్రకాశ్, బెల్లకొండ సాలయ్య, ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికైన వారిని జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రేపాక స్వామి, మల్లయ్య, క్రిష్ణ, యాదగిరి, బాలనర్సయ్య, కమలమ్మ, అండాలు, ఆంజనేయులు, తదితరులు అభినందనలు తెలిపారు.

పారుపల్లి చైర్మన్‌గా సత్తిరెడ్డి

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పారుపల్లి పాల సంఘం చైర్మన్‌గా శనివారం అముదాల సత్తిరెడ్డి ఎన్నికయ్యారు. డైరెక్టర్‌లుగా కుక్కల చంద్రయ్య, బద్దిపడగ పోతుగంటి యాదయ్యలు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి యమగాని రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ ఐలేని నర్సిరెడ్డి పాల్గొన్నారు.

వీరారెడ్డిపల్లి చైర్మన్‌గా జక్కుల కిష్టయ్య

తుర్కపల్లి : మండలంలోని వీరారెడ్డిపల్లి పాల ఉత్పత్తి దారుల సమకార సంఘం ఎన్నికలు శనివారం నిర్వహించారు. చైర్మన్‌గా జక్కుల కిష్టయ్య యాదవ్ ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల శ్రీవాణివెంకటేష్, మాజీ చైర్మెన్ నర్సింహ్మరెడ్డి, మల్లారెడ్డి, అంజిరెడ్డి, నర్సింహులు, నారాయణ, శ్రీనివాస్, కనకయ్య, వేమరాజు, భాస్కర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సహకార దినోత్సవం

అడ్డగూడూరు : మండల కేంద్రలోని ప్రాథమిక వ్యవసా సహకార సంఘం ఆ కార్యాలయంలో శనివారం 101వ అంతర్జాతీయ సహకార దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు సహకార సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు నర్సిరెడ్డి, బిక్షం , వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని శనివారం సంస్థాన్ నారాయణపురం పీఏసీఎస్‌లో ఘనంగా నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి జెండాను ఆవిష్కరించారు.


సంస్థాన్‌నారాయణపురం : జెండాను ఆవిష్కరిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ జంగారెడ్డి

ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు బొడ్డుపల్లి గాలయ్య, ఉప్పల కృష్ణ, సీఈఓ శేఖర్, శంకర్, యాదయ్య, వెంకటేష్, రైతులు భాలకృష్ణ, రమేష్ ఉనారు.

ఆర్థిక సాయం అందజేత

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని గుడిమల్కాపురంలో రెవెల్లి రాములు ఇటీవల మృతి చెందగా అతడి కుటుంబానికి సామాజిక సేవకుడు శివరాత్రి విద్యాసాగర్ శనివారం గుడిమల్కాపురంలో రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయ శ్రీరాములు, ఎల్లయ్య, లింగస్వామి, వీరస్వామి, మహేందర్, బుచ్చయ్య, స్వామి, రాములు, శ్రీనివాస్, మహేష్, లింగస్వామి తదితరలున్నారు.

మోపా జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల నియామకం

భువనగిరిటౌన్ : తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(మోపా) జిల్లా అధ్యక్షుడిగా గుర్రాల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బండారి ప్రసాద్‌ముదిరాజ్ నియమితులయ్యారు. శనివారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పులిదేవేందర్ ఈ మేరకు ఉత్తర్వులు అందజేశారు.

రాష్ట్ర కార్యదర్శిగా దాసరి వీరన్న

అడ్డగూడూరు : మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన దాసరి వీరన్న ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర(మోపా) రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. శనివారం నిర్వహించిన ఆ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయనకు నియామకపత్రాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగుట్టు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్‌లు అందజేశారు.



అర్చక సంఘం కమిటీ ఎన్నిక

రాజాపేట : దూపదీప నైవేద్య అర్చక సంఘం కమిటీ అధ్యక్షుడిగా చల్లూరు గ్రామానికి చెందిన శంభు భద్రప్పను శనివారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా తిరునగరి వెంకటేశం, కార్యదర్శి పెంట సత్యనారాయణ, కోశాధికారి కోరక్కొవలూరు పాండురంగ స్వామిలు ఎన్నికయ్యారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

రాజాపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రజకులకు ప్రభుత్వ కార్యాలయాల్లో దోబీ పనికల్పించేందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి శనివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర ప్రధాన సట్టు తిరుమలేష్ నాయకులు గిరిరాజు వెంకటయ్య, మెగిలి ఇస్తారి, ఎస్ సిద్దులు పాల్గొన్నారు.

టైల్స్ మేస్త్రీ మండల కమిటీ అధ్యక్షుడిగా శ్రీనివాస్

వలిగొండ : మండలకేంద్రంలో సీఐటీయూ అనుబంధం సంఘం టైల్స్ మేస్త్రీ నూతన మండల కమిటీని భవన నిర్మాణ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు రాదారపు మల్లేశ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బాతరాజు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా బోయ యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా కర్రె రామకృష్ణ, సభ్యులుగా చలిబీమల కృష్ణ, కూర రవి, కుసంగి లక్ష్మణ్, ఎడ్ల రవి, మాంద్ర నర్సింహ, చేగూరి శంకర్, మచ్చ సంతోష్, కర్రె రాములు, పిట్టల ఋషిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సంక్షిప్త సమాచారం

పీఈటీని నియమించాలి

బీబీనగర్ : బీబీనగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పీఈటీ ఉపాధ్యాయుడిని నియమించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. శనివారం పాఠశాలను సందర్శించిన వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు పాఠ్య పుస్తకాలను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సందెల రాజేష్, టోకదాసు పవన్, పాల్గొన్నారు.

శరద్ యాదవ్‌కు నివాళి

మోత్కూరు : ఎన్‌డీఏ మాజీ కన్వీనర్, కేంద్ర మాజీ మంత్రి, శరద్ యాదవ్ 76వ జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో శరద్ యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, మత్స్యగిరి, సతీష్, యాదయ్య, రఘుపతి, నర్సింహ్మ, లక్ష్మయ్య, సోమయ్య, నరేష్ పాల్గొన్నారు.

సహకార బ్యాంకు ఉద్యోగుల నిరసన

వలిగొండ : సహకార బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని ఆ బ్యాంకు ఉద్యోగులు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సహకార ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ జిల్లా డైరెక్టర్ శ్రీకాంత్, శ్రీలత, రైతులు పాల్గొన్నారు.

మండలి వైస్ చైర్మన్‌ను కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు

చౌటుప్పల్ : జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చౌటుప్పల్‌కు చెందిన పాశం సంజయ్‌బాబు ఆధ్వర్యంలో శనివారం ముదిరాజ్ ముఖ్యనేతలను హైదరాబాద్‌లో కలిశారు. శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, తెలంగాణ రాష్ట్ర మత్స్య సొసైటీ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ ముదిరాజ్‌లను కలిసి సన్మానించారు. సొసైటీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు కొల్పుల హరినాథ్, రాష్ట్రకార్యదర్శి పెంట నర్సింహ్మ, ప్రతినిధులు వాకిటి కృష్ణ, పల్లెపాటి బాలయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు దేవుడితో సమానం


భువనగిరి టౌన్ : వైద్యులను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు


మోత్కూరు : కేక్ కట్ చేస్తున్న వైద్యులు

మోత్కూరు : ఆపదలో ఉన్న వారికి తమ వైద్య సేవల ద్వారా ప్రాణాలు రక్షిస్తున్న వైద్యులు దేవుడితో సమానమని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మినర్సింహారెడ్డి అన్నారు. శనివారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మోత్కూరు మండల శాఖ ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న డాక్టర్లను సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జి.లక్ష్మీనర్సింహరెడ్డి, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఎడ్ల యాదగిరిరెడ్డి, మధు, శ్రీపతి, చంద్రమౌళి, ఉయ్యాల అంజయ్య, మోత్కూరు రెడ్‌క్రాస్ మండల శాఖ అధ్యక్షుడు ఓ.సత్యనాథ్, కార్యదర్శి మెట్టు మంగేష్, ఉపాధ్యక్షులు వెంకట్‌రెడ్డి, కోశాధికారి బుస్సా రవి, ప్రతినిధులు చేపూరి అనిల్, ఎస్.ఎన్.చారి, సుబ్రహ్మణ్యంశర్మ, హైమద్, చాడ మంజుల, సరస్వతి, బీసు మత్స్యగిరి పాల్గొన్నారు.

భువనగిరి : మండలంలోని అనాజీపురం గ్రామంలో శనివారం డాక్టర్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడో వార్డు మెంబర్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఆర్ఎంపీ డాక్టర్ శ్రీనివాస్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ గునుగుంట్ల కల్పనాశ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచ్ మైలారం వెంకటేశం, మాజీ సర్పంచ్ రాయపురం అశోక్, వార్డు సభ్యులు వెలిశాల కృష్ణ, గోగు శ్రీనివాస్, జంగమ్మ, బాలయ్య, లక్ష్మీ, వెంకటేష్, భారతమ్మ , నాయకులు మాణిక్యం, అంజయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని మల్లిఖార్జున హైస్కూల్‌లో శనివారం డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయి మంచికంటి డెంటల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్యులు మంచికంటి వెంకటేష్, రాజేశ్వరిలు విద్యార్థులకు దంత పరీక్షలు చేశారు. అలాగే స్థానిక వైద్యులను మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు సన్మానించారు. వైద్యులను సేవలను కొనియాడారు. . కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, వైద్యులు అలివేలు, యశోద, శ్వేతప్రియాంక, శ్రీనివాస్‌ప్రసాద్, సుభాషిణి, వీరన్న, పాండురంగం, రాజగోపాల్‌రెడ్డి, కాటంరాజు, తదితరులు ఉన్నారు.స్కూల్ చైర్మన్ మల్లారెడ్డి, ప్రిన్సిపల్ సుధీర్, ఇంచార్జీ దేవిరావు, వెంకటాచారి పాల్గొన్నారు.

తుర్కపల్లి : డాక్టర్ డే సందర్భంగా మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అంబటి చెన్నకిష్టయ్యను , బొడ్డు క్రిష్ణ, గ్రామీణ వైద్యుల మండల అధ్యక్షుడు పెండెం రవిని రాజపేట మండలానికి చెందిన ఉప్పల రమేష్‌ను సన్మానించి, యాదాద్రి లక్ష్మీ నర్సింహ్మని ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.


తుర్కపల్లిలో..

భువనగిరిటౌన్ : డాక్టర్స్ డే పురస్కరించుకుని భువనగిరి పట్టణంలోని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, వివిధ సంఘాల ఆధ్వర్యంలో పలువురు డాక్టర్లను సన్మానం చేశారు. భువనగిరి పట్టణంలోని విశిష్ట సేవల అందిస్తున్న డాక్టర్లును జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత


తుర్కపల్లి : చెక్కు అంద జేస్తున్న బొట్ల యాదయ్య

తుర్కపల్లి : మండలంలోని దయ్యబండ తండాలో వాంకుడోత్ లింగకురూ.37500, వాంకుడోత్ రవికి రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలితశ్రీనివాస్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, హరినాయక్, భాస్కర్‌నాయక్, వెంకటేశం, లక్ష్మన్ నాయక్, దయ్యబండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నరేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండల కేంద్రానికి చెందిన మంత్రి నర్సయ్యకు మంజూరైన రూ.60వేల సీఎం సహాయ నిధి చెక్కును బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదయ్య అందజేశారు. అందించిన వారిలో ఎగ్గిడి కృష్ణ, బురాన్, మధు, బీరయ్య పాల్గొన్నారు.